## ట్రాన్స్‌జెండర్ల వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 24 ( నమస్తే తెలంగాణ ) : సొసైటీ ఫర్ ట్రాన్స్‌మెన్ ఆక్షన్ అండ్ రైట్స్(స్టార్), సాలిడారిటీ ఫౌండేషన్, క్విర్‌వెల్‌నెస్ సెంటర్, పయానా, నిర్మాణ్ ఆర్గనైజేషన్, క్విర్ బంధు పేరెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ట్రాన్స్ పురుషుల వర్క్‌షాప్ జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డల్స్ సెక్రటరీ మెంబర్ కళార్చన మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో ట్రాన్స్ జెండర్ వ్యక్తుల హక్కులపై సరైన అవగాహన లేకపోవడంతో పురుషులో మానసిక, శారీరక సమస్యలు పెరుగుతున్నాయన్నారు. కొందరు ట్రాన్స్ జెండర్లు ఆత్మహత్యలు కూడా చేసుకుంటున్నారని తెలిపారు. ప్రభుత్వం ట్రాన్స్‌జెండర్ల సమస్యలను పట్టించుకుని వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారత శాఖ అసిస్టెండ్ డైరెక్టర్ ఏ. రాజేందర్, డాక్టర్ జయంతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచ కరాటే ఫెడరేషన్ గుర్తింపు

చాదర్‌ఘాట్, ఫిబ్రవరి 24:వరల్డ్ కరాటే ఫెడరేషన్ అక్రిడిటెడ్ కోచ్‌గా పాకో మార్షల్ ఆర్ట్స్ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ వ్యవస్థాపకుడు సయ్యద్ ఇఫ్తేకార్ హుస్సేన్ అర్హత సాధించారు. ఈ మేరకు వరల్డ్ కరాటే ఫెడరేషన్ ప్రతినిధుల నుంచి ఇఫ్తేకార్ హుస్సేన్ సర్టిఫికెట్‌ను అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రథమంగా ప్రపంచ కరాటే ఫెడరేషన్ గుర్తింపు పొందిన కోచ్‌గా తనకు దక్కడం పట్ల ఇఫ్తేకార్ హుస్సేన్ సంతోషం వ్యక్తం చేశారు.

# టీ నుంచి డిటర్జెంట్ వరకు..

కాటేదాన్ కేంద్రంగా నకిలీ నిత్యావసర వస్తువులు

పేరున్న బ్రాండ్లతో అమ్మకాలు • పట్టుబడిన రాజస్థానీ ముఠా

● ముగ్గురి అరెస్టు.. రూ. 2 కోట్ల విలువైన సొత్తు స్వాధీనం

సిటీబ్యూరో, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ): ప్రజల ప్రాణాలకు హాని కలిగించే విధంగా నకిలీ నిత్యావసర, కొబ్బరి నూనె, మసాలాలు వంటి కిరాణా సరుకులను కాటేదాన్, నాగారం కేంద్రంగా తయారు చేసి, పేరున్న బ్రాండ్ల పేర్లతో విక్రయాలకు పాల్పడుతున్న రాజస్థానీ ముఠాకు చెందిన ముగ్గురు నిందితులను నగర సెంట్రల్‌జోన్ టాస్క్ ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుల వద్ద నుంచి రూ. 2కోట్ల విలువ చేసే సొత్తును స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. డీసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈస్ట్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాల్ వివరాలు వెల్లడించారు. రాజస్థాన్‌కు చెందిన మహేంద్రాసింగ్, శ్యామ్ భాటి, కమల్ భాటిలు ఉపాధి కోసం కొంత కాలం కిందట నగరానికి వలస వచ్చారు. మహేంద్రసింగ్ కీసర మండలంలోని నాగారంలో, శ్యామ్, కమల్ భాటీలు బేగంబజార్ నివాసముంటూ నకిలీ నూనెలు, ఆహార పదార్థాలు, కిరాణా వస్తువులను తయారు చేస్తున్నారు. పారాచూట్ కొబ్బరి నూనె, రెడ్‌లేబుల్ టీ పౌడర్, ఎవరెస్ట్ మసాలాలు, సర్ఫ్ ఎక్స్‌ఎల్ డిటర్జెంట్ పౌడర్, లైజాల్, హార్పిక్ తదితర బ్రాండెడ్ పేర్లతో అన్ని రకాల నిత్యావసర కిరాణా వస్తువులను తయారు చేసి, నగరంలోని సూపర్ మార్కెట్లు, కిరాణా జనరల్ స్టోర్లకు సరఫరా చేస్తున్నారు. బ్రాండెడ్ కంపెనీలకు చెందిన లేబుల్స్‌ను ఢిల్లీ, గుజరాత్, బెంగళూరు నుంచి కొనుగోలు చేసి, వాటిలో నకిలీ వస్తువులు, ఆహార పదార్థాలు, వంట నూనెలను ప్యాక్ చేసి మార్కెట్లోకి విడుదల చేస్తున్నారు. ఈ మేరకు సమాచారం అందుకున్న సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు, కాచిగూడ పోలీసులతో కలిసి ఒకేసారి సైబరాబాద్ పరిధిలోని కాటేదాన్, బేగంబజార్, రాచకొండ పరిధిలోని నాగారంలోని గోదాంలు, తయారీ కేంద్రాలపై దాడులు జరిపి నిందితులను అరెస్టు చేశారు. వారి నుంచి రూ.2 కోట్ల విలువైన 30 రకాల బ్రాండ్‌లకు చెందిన నకిలీ ఆహార పదార్థాలు, నూనెలు, కిరాణా వస్తువులను స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. డీసీపీ

రష్మీ పెరుమాల్ పర్యవేక్షణలో జరిపిన ఈ దాడుల్లో సెంట్రల్‌జోన్ టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాజు నాయక్, కాచిగూడ ఇన్‌స్పెక్టర్ ఎన్. రామ లక్ష్మణ్‌రాజు, ఎస్ ఐలు సాయికిరణ్ తదితరులు పాల్గొన్నారు

## రుణం ఇస్తామని.. దోచుకొని..

బడంగ్‌పేట, ఫిబ్రవరి 24: రుణం పేరిట.. డబ్బులు కాజేసిన వ్యక్తులను మీర్‌పేట పోలీసులు అరెస్టు చేశారు. మీర్‌పేట సీఐ కాశీ విశ్వనాథ్ కథనం ప్రకారం.. మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లా, రాజాపూర్ తాలూకాలో బన్సీలాల్ శర్మకు చెందిన 15 ఎకరాల వ్యవసాయ భూమిని రూ.5 కోట్లకు జమీర్ నిజాం కొనుగోలు చేసేందుకు నిర్ణయించాడు. నగరానికి చెందిన ఫైనాన్షియర్ నరేందర్‌రెడ్డి, దుర్గా పరదాద్, దుర్గాపని వద్ద రూ. 5 కోట్ల రుణం అడిగాడు. డబ్బులు ఇచ్చేందుకు వారు రూ. 50 లక్షలు సెక్యూరిటీ డిపాజిట్ అడగ్గా.. అంగీకరించాడు. ఆ డబ్బులతో జమీర్ జిల్లెలగూడలోని స్వాగత్ గ్రాండ్ హోటల్‌కు రాగా.. నరేందర్‌రెడ్డి అతడి అనుచరుడు బెదిరించారు. రూ. 50 లక్షలు తీసుకొని..పారిపోయారు. నిందితులను అరెస్టు చేసిన పోలీసులు వారి నుంచి రూ. 46 లక్షలను స్వాధీనం చేసుకున్నారు.

## పిల్లలను అమ్ముతున్న ముఠా అరెస్టు

కీసర : కీసర పోలీసుస్టేషన్ పరిధిలో పిల్లలను అమ్ముతున్న ముఠాను మల్కాజిగిరి ఎస్‌వోటీ పోలీసులు పట్టుకున్నారు.. కీసర మండలం అహ్మద్‌గూడ చౌరస్తాలో 4 నెలల మగశిశువుని ప్రసన్న, లక్ష్మి అనే మహిళలు చిన్నపిల్లలను అమ్మే గ్యాంగ్ సనా, ఎఫ్సిబాలకు విక్రయిస్తుండగా విశ్వసనీయ సమాచారం మేరకు మల్కాజిగిరి ఎస్‌వోటీ వారిని పట్టుకొని కీసర పోలీసులకు అప్పగించింది.

## చర్లపల్లి జైలులో అదాలత్

చర్లపల్లి, ఫిబ్రవరి 24 : చర్లపల్లి కేంద్ర కారాగారంలో శనివారం జైలు అదాలత్ నిర్వహించారు. రంగారెడ్డి జిల్లా ఎల్బీనగర్ మూడో అదనపు జడ్జి రవి ఆధ్వర్యంలో ఎల్బీనగర్, హయత్‌నగర్ కోర్టులకు సంబంధించి నిర్వహించిన జైలు అదాలత్‌లో పలు కేసులను పరిష్కరించారు. అనంతరం కేంద్ర కారాగారంలో జడ్జి రవి ఖైదీల సమస్యలను అడిగి తెలుసుకొని వారికి కల్పిస్తున్న సౌకర్యాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సూపరింటెండెంట్ సంతోష్‌కుమార్ రాయ్, డిప్యూటీ సూపరింటెండెంట్లు కృష్ణమూర్తి, కాళీదాసు, జైలర్ రామకృష్ణ, డిప్యూటీ జైలర్లు రావుల సురేశ్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## హత్యకేసు నిందితుల అరెస్టు

వివరాలు వెల్లడిస్తున్న మల్కాజిగిరి డీసీపీ పద్మజ

ఉప్పల్, ఫిబ్రవరి 24 : హత్య కేసులో నలుగురు నిందితులను ఉప్పల్ పోలీసులు అరెస్టు చేసి..రిమాండ్‌కు తరలించారు. ఉప్పల్ వెలుగుగుట్ట రోడ్డులో బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ఆదర్శనగర్‌కు చెందిన సాయికుమార్‌ను కత్తితో పొడిచి పరారయ్యారు. చికిత్స పొందుతూ సాయికుమార్ మృతిచెందాడు. కేసు నమోదు చేసుకొని..దర్యాప్తు చేసిన పోలీసులు లైంగిక వేధింపు నేపథ్యంలోనే హత్య జరిగినట్లు తేల్చారు. ఉప్పల్ పోలీస్‌స్టేషన్‌లో మల్కాజిగిరి డీసీపీ పద్మజ వివరాలను వెల్లడించారు. ఉప్పల్ రాఘవేంద్రనగర్ కాలనీలో ఉండే మహిళ ఇద్దరు ఆడపిల్లలతో కలిసి నివాసముంటున్నారు. ఈ క్రమంలో సాయికుమార్ అనే వ్యక్తి తనను వేధిస్తున్నట్లు గతంలోనే ఆమె పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి రిమాండ్‌కు కూడా తరలించారు. అయినా సాయికుమార్ వేధింపులు కొనసాగుతుండటంతో సదరు మహిళ తెలిసిన బంధువు దీపక్‌కుమార్‌ను సంప్రదించారు. అతడు తన స్నేహితుడైన బాలకృష్ణతో కలిసి సాయికుమార్ అడ్డు తొలగించుకోవాలని పథకం వేశారు. ఈ క్రమంలో ఫిబ్రవరి 20న మాట్లాడేది ఉందంటూ.. అతడిని ఉప్పల్ క్రికెట్ స్టేడియం జెన్‌పాక్ట్ రోడ్డులోకి పిలిచారు. సదరు మహిళ కుమార్తె కారం పొడి చల్లగా.. మిగతా ఇద్దరు సాయికుమార్‌పై కత్తితో పొడిచి చేసి చంపేశారు. కేసు దర్యాప్తు చేపట్టిన పోలీసులు.. ఉప్పల్ మండే మార్కెట్‌లో నిందితులు కత్తిని కొనుగోలు చేసినట్లు తేల్చారు. దీపక్‌కుమార్, శివాణి, బాలకృష్ణతోపాటు సదరు మహిళను హత్య కేసులో నిందితులుగా గుర్తించి..అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

## రైలు టికెట్లు రద్దు చేస్తుండగా..

బంజారాహిల్స్, ఫిబ్రవరి 24: ఆన్‌లైన్‌లో రైలు టికెట్లను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో సైబర్ నేరగాళ్లు ఓ మహిళ అకౌంట్ నుంచి డబ్బులు కాజేశారు. ఈ ఘటన బంజారాహిల్స్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. రోడ్ నం. 5లో నివాసముంటున్న ఓ మహిళ ఎల్ఐసీలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌గా పనిచేస్తుంటారు. పది రోజుల కిందట ఆన్‌లైన్‌లో రైలు టికెట్లను రద్దు చేసేందుకు ప్రయత్నిస్తుండగా ఎల్ఐసీ క్రెడిట్ కార్డు వివరాలను నమోదు చేయాల్సి వచ్చింది. ఈ క్రమంలోనే సైబర్ నేరగాళ్లు ఆమె అకౌంట్ నుంచి రెండు దఫాలుగా రూ. 20,467 కాజేశారు. పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

## సంగీత దర్శకుడు కళ్యాణ్ రిమాండ్

నాంపల్లి కోర్టులు, ఫిబ్రవరి 24 (నమస్తే తెలంగాణ) : ఓ యువతిని మోసం చేసిన కేసులో సంగీత దర్శకుడు కళ్యాణ్‌కు 14 రోజుల రిమాండ్ విధిస్తూ.. 17వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ ఆదేశాలు జారీ చేశారు. ఫిర్యాదులో బాధితురాలు పేర్కొన్న వివరాల ప్రకారం.. బాధితురాలు మధురానగర్‌లోని ఓ హాస్టల్ ఉంటూ.. గాయకురాలిగా అవకాశాల కోసం ప్రయత్నిస్తున్న క్రమంలో 2021లో కృష్ణానగర్‌లో ఉంటున్న సంగీత దర్శకుడు కళ్యాణ్‌తో పరిచయం ఏర్పడింది. అతడు పెండ్లి చేసుకుంటానని నమ్మించి.. లైంగికదాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో ఆమె గర్భం దాల్చగా.. కళ్యాణ్ ఆమెకు గర్భస్రావం చేయించాడు. పెండ్లి చేసుకోవాలని కోరగా, తప్పించుకొని తిరుగుతుండటంతో బాధితురాలు పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. పోలీసులు 376, 417 సెక్షన్ల కింద కేసు నమోదు చేసి.. నిందితుడిని కోర్టులో హాజరుపరిచారు. జూబ్లీహిల్స్ సీఐ శేఖర్ సమక్షంలో రిమాండ్ కేసు డైరీని పరిశీలించిన అనంతరం..కళ్యాణ్‌ను మార్చి 9 వరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించాలని మెజిస్ట్రేట్ అధికారులను ఆదేశించారు. దీంతో నిందితుడిని చంచల్‌గూడ జైలుకు తరలించారు.

## అమ్యూజ్‌మెంట్ లైసెన్స్ లేకుండా..

బంజారాహిల్స్,ఫిబ్రవరి 24: అమ్యూజ్‌మెంట్ లైసెన్స్ లేకుండా భారీ ఎత్తున శబ్ద కాలుష్యాన్ని కలిగించే విధంగా మ్యూజిక్ ప్లే చేస్తున్న బార్ నిర్వాహకులపై బంజారాహిల్స్ పోలీసులు కేసు నమోదు చేశారు. బేగంబజార్‌కు చెందిన సోమ్‌నాథ్ అహీర్ మాన్‌సింగ్ అనే వ్యాపారి బంజారాహిల్స్ రోడ్ నం. 12లోని 'సచ్చీ స్కై బార్' పేరుతో బార్ అండ్ రెస్టారెంట్ నిర్వహిస్తున్నాడు. శనివారం రాత్రి పదిన్నర ప్రాంతంలో బంజారాహిల్స్ పీఎస్‌కు చెందిన పెట్రోలింగ్ సిబ్బంది విధుల్లో ఉండగా భారీ ఎత్తున శబ్ద కాలుష్యం కలిగిస్తూ మ్యూజిక్ ప్లే చేస్తున్నట్లు గుర్తించారు. లోనికి వెళ్లి తనిఖీ చేయగా సచ్చీ స్కై బార్‌కు నగర పోలీసుల నుంచి అమ్యూజ్‌మెంట్ లైసెన్స్ లేదని తేలింది. దీంతో బార్ నిర్వాహకుడు మాన్‌సింగ్‌తో పాటు మేనేజర్ సీహెచ్. దీపక్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బీసీలకు 63 శాతం సీట్లు కేటాయించాలి

కాచిగూడ, ఫిబ్రవరి 24: బీసీ జనగణనలో కులగణన చేపట్టి, చట్టసభల్లో బీసీలకు 63 శాతం సీట్లు కేటాయించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు గుజ్జ సత్యం కేంద్రాన్ని డిమాండ్ చేశారు. శనివారం కాచిగూడలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ బీసీలకు రాజ్యాంగ హక్కులను కల్పించాలన్నారు. బీసీ రిజర్వేషన్లను 25 శాతం నుంచి 50 శాతానికి పెంచాలని డిమాండ్ చేశారు.

## జర్నలిస్టు శంకర్‌పై దాడి ఘటనలో కాంగ్రెస్ నేతల హస్తం ?

మన్సూరాబాద్, ఫిబ్రవరి 24: జర్నలిస్టు శంకర్‌పై జరిగిన దాడిలో కాంగ్రెస్ నాయకుల హస్తం ఉన్నట్లు సోషల్ మీడియాలో ప్రచారం సాగుతున్నది. రెక్కీ నిర్వహించి పథకం ప్రకారమే దాడి జరిగిందంటూ.. ఆరోపణలు వినిపిస్తున్నాయి. దాడి చేసినట్లు భావిస్తున్న వ్యక్తి సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి సీతక్కతో ఉన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో చక్కర్లు కొడుతున్నాయి. దాడి జరిగిన సమయంలో జర్నలిస్టు శంకర్ వెంటే ఉన్న మరో బాధితుడు దండిగ నర్సింహ కథనం ప్రకారం.. ఈనెల 21న ఎల్బీనగర్, హస్తినాపురానికి చెందిన కాంగ్రెస్ నేత సాయిరాంరెడ్డి, మరో ఇద్దరు వ్యక్తులు సిరీస్ రోడ్డులో ఉండే న్యూస్‌లైన్ కార్యాలయం వద్ద రెక్కీ నిర్వహించారు. సాయిరాంరెడ్డితో పాటు వచ్చిన ఇద్దరు వ్యక్తులు న్యూస్‌లైన్ కార్యాలయం గురించి చుట్టు పక్కల ప్రాంతాల్లో ఆరా తీశారు. పథకం ప్రకారమే గురువారం రాత్రి 10:40 గంటల సమయంలో దాడి చేశారు. న్యూస్‌లైన్ కార్యాలయం నుంచి బయటకు రాగానే ఓ వ్యక్తి కావాలని కారుకు అడ్డుగా వచ్చాడు. వెనుక నుంచి ఇద్దరు యువతులు ద్విచక్రవాహనంపై వచ్చి కారును ఢీకొట్టారు. వెంటనే సదరు యువతులు అప్పటికే అక్కడ వేచి ఉన్న యువకులకు ఫోన్ చేయడంతో క్షణాల్లోనే వారు వచ్చి జర్నలిస్టు శంకర్‌పై దాడి చేశారు. ఇందులో కాంగ్రెస్ నాయకుడు సాయిరాంరెడ్డితో పాటు ఆ పార్టీ ఇతర నాయకుల హస్తం ఉన్నట్లు బాధితుడు దండిగ నర్సింహ ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలతో పాటు ఇటీవల కొడంగల్‌లో పేదల అసైన్డ్ భూములు లాక్కున్న విషయాలను బయటకు తీశారని, ఆ ఆక్రోశంతోనే జర్నలిస్టు శంకర్‌పై హత్యాయత్నం జరిగిందని తెలిపారు.

### ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదు..

సీఐ అంజిరెడ్డి

జర్నలిస్టు శంకర్‌పై జరిగిన దాడి యాక్సిడెంటల్‌గా జరిగింది. ఇందులో ఎలాంటి రాజకీయ ప్రమేయం లేదు. న్యూస్‌లైన్ కార్యాలయం పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ కెమెరాలను మా సిబ్బంది పరిశీలించారు. దాడిలో ఎలాంటి కుట్ర కోణం ఉన్నట్లు కనిపించలేదు. దాడికి పాల్పడిన ప్రవీణ్, మహేశ్‌ను ఇప్పటికే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించాం. కారును వెనుక నుంచి ద్విచక్రవాహనంతో ఢీకొట్టిన యువతులకు 41(ఏ) కింద నోటీసులు జారీ చేశాం.


# నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**BORE WELLS**

★శ్రీ వెంకటేశ్వర బోర్‌వెల్స్: 4 1/2 - 800 Fts., 6 1/2 - 2000 Fts., రీబోర్ & ఫ్లషింగ్ రీజనబుల్ ప్రైస్. సంప్ర: శ్రీనివాస్‌రెడ్డి, ఫోన్: 9000193999, 90002 93999. NT-313891

**భూగర్భ జల పరిశోధన**

★రెడియానిక్ స్కానర్ ద్వారా శాస్త్రీయంగా పరీక్షించి, నమ్మకంగా బోర్ పాయింట్ చూపబడును. G.విఠల్ రెడ్డి, హైదరాబాద్. సంప్ర: 9490079964, 8179113038. NT-313080

**PEST CONTROL**

★చెదలు, బొద్దింకలు నివారణ: న్యూ కన్‌స్ట్రక్షన్ ట్రీట్‌మెంట్ 10 సంవత్సరాల గ్యారెంటీ మరియు శానిటైజర్ స్ప్రే కొరకు సంప్ర: 9392468282, 8333030227. NT-319375

★ARG పెస్ట్ కంట్రోల్, సల్ఫీస్, చెదలు 2BHK 2,000/-, 3BHK 2,500/-, బొద్దింకలు జెల్ 599/- చీమలు, ఎలుకలు, నల్లులు, బల్లులు, న్యూ కన్‌స్ట్రక్షన్ 10 yrs. వారెంటీ. Ph: 9912808736. NT-319960

**PACKERS & MOVERS**

★Sri Sai Packers & Movers Local and all over India, Resonable Price. Head Office Nacharam: 27176927, Ameerpet: 9866379391, DSNR: 9666993927, KKP: 9949513929, MP: 9848263927, ECIL: 9666983927. NT-319968

**GOLD FINANCE**

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-319697

**FINANCIAL SERVICES**

★Without I.T. Returns, Cash Sal, Cibil issues, Latest Registration Documents provide Home & Mortgage, Car Loans from Banks $ NBFC. Ph: 9618515325 / 9989685880. NT-319958

★With / Without Income Proof & Building Permission Plan. Plot / House Purchase / Constn. / Mortgage / Takeover & Topup / NRI / Existing Industry with Latest 1 Yr. Registered Documents & without Old Link Documents can be processed. Ultimate Finsers. Ph: 9246578746. NT-313899

**BUSINESS OFFER**

★అందరికీ గొప్ప సువర్ణావకాశం: ఇంటిదగ్గర ఉంటూనే మీరు సంపాదిస్తూ, మరో 10 మందికి ఉపాధి కల్పించే Part/Full Time Work రోజుకి 4 గంటల వర్క్ మాత్రమే. 15K to 30K Monthly, స్మార్ట్ ఫోన్ తప్పనిసరి. పూర్తి శిక్షణ, సహకారం అందించబడును. సంప్ర: 9490996636. NT-319975

**మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును**

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899. NT-319957-All

**TV REPAIR**

★Laxmi Electronics, LG, Sony, Samsung, All Company LED, LCD TV Repairs at your home. 30 Yrs. Exp. Laxmi Electronics. 7995837063. NT-319954

**TOURS & TRAVELS**

★29/02 - రామేశ్వరం, అరుణాచలం 22 యా॥ 10 రో॥; ★16/03 - కాశీ, నేపాల్, ముక్తినాథ్; ★06/04 - కాశీలో 9 ని॥; ★27/04 - అష్ట వినాయకులు; ★09/05 - భువనేశ్వర్, కోణార్క్, కలకత్తా, గంగాసాగర్, కామాఖ్య; ★11/05 - అరికైలాస్, ఓం పార్వతీ యాత్ర 10 రో॥; ★20/07 - బద్రి, కేదార్. భాస్కరరావు, 9848486847. NT-311575

★05/05/24 - అయోధ్య కాశీ, నేపాల్, ముక్తినాథ్, రో॥ 15, యా॥ 24, రూ. 36,600/- & ★24/05/24 - చార్‌ధామ్, ఆగ్రా, ఢిల్లీ, యమునోత్రి, గంగోత్రి, కేదార్, బద్రినాథ్, రో॥ 14, యా॥ 16, రూ. 36,000/- A/C రై+బ+భో+చ. Ph: 9397617094. NT-520

**దర్శనం టూర్స్ & ట్రావెల్స్**

★5/5-నర్మదా పుష్కరాలు, ఓంకారేశ్వర్; ★20/05-చార్‌ధామ్ యాత్ర; ★06/06-కాశీ, అయోధ్య, గయ; ★16/06-కాశీ, నేపాల్, ముక్తినాథ్. సంప్ర: 8121682275 / 9849747093. NT-319666

**OLD AGE HOME**

★మీన్స్ వృద్ధుల సేవా సంస్థ నందు వృద్ధులకు, బెడ్ పేషెంట్స్‌కు, దీర్ఘవ్యాధులతో ఉన్నవారికి, మానసిక, శారీరక వికలాంగులకు 24 గం॥ వైద్య, భోజనం, వసతి. ECIL, Hyd. సంప్ర: 9949520296, 7981467036, 9700006699. NT-319830

**HOME TUTIONS**

★Home Tutions for Classes upto 10 (CBSE / ICSE / STATE), Intermediate, Degree, BE / B.Tech., IIT & NEET Foundation, Mains & Advanced, Chess by Talented Tutors. Welcome Male, Female Tutors. Contact: Ascent Study Circle, Ph: 9912353330, 9912340561. NT-319715

**PLOT FOR SALE**

★షాద్‌నగర్ మున్సిపల్ పరిధిలో గజం: 15,999/- వేలకే HMDA Approvedతో ఇల్లు కట్టుకోవడానికి రెడీగా ప్లాట్స్ కలవు. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-319386

★షాద్‌నగర్ @ కేశంపేట టౌన్‌లో DTCP లేఔట్‌లో ఫుల్ డెవలప్‌మెంట్స్‌తో, 0% ఇంట్రస్టుతో, 20 EMI పద్ధతిలో ఓపెన్ ప్లాట్స్ కలవు. డైరెక్ట్ కంపెనీ ఆఫర్, ఫ్రీ సైట్ విజిట్ కొరకు సంప్ర: 9949695027. NT-319836

**PLOT FOR SALE**

★కేవలం 6 లక్షలకే ప్లాటు శ్రీగంధం చెట్లతోపాటు. కేవలం 8.50 లక్షల ప్లాటుతో ప్రతినెల రూ. 12,000/- రెంటు నెలకు. 7893397527. NT-311590

★ఈరోజే ఇల్లు కట్టుకోవచ్చు - కాటేజ్/గెస్ట్‌హౌస్ కొరకు 1 గజం: రూ. 3,000/- మాత్రమే. నేషనల్ హైవే (వరంగల్)కు 2 కి.మీ., యాదగిరిగుట్టకు 4 కి.మీ. ఇండ్ల మధ్యలో... లిమిటెడ్ ప్లాట్లు మాత్రమే. A.ప్రవళ్లిక, 9581478475. NT-319969

★Open Plot 267 Sq.yrds, N/W Facing, Both 40' Road Facing, Aushapur, Near Highway Road, Ghatkesar. Ph: 9603159939. NT-311576

★ఘట్‌కేసర్‌కి అతి దగ్గరలో మరియు AIIMS హాస్పిటల్ మధ్య HMDA Plots తక్కువ ధరకు కలవు. ఇప్పుడే ఇళ్లు కట్టుకోవచ్చు. కొన్ని Plots కలవు. 9704695889, 9505980640. NT-319713

★Kundanpally Inside ORR Exit 8, Near Keesara, 200 Sq.yds. 2 Plots, East Facing Rs. 35,000/- per Sq.yard, Gated Community, Genuine Buyers Call: 9059163247. NT-313989

★Plot for Sale in Nagole Prime Location, 130 Sq.yds., North Facing, Full LRS paid, 1L per Sq.yd. (Negotiable). Ph: 8106971306 / 9959097993. NT-311535

★Shamirpet, Medchal Dist.-194 Sq.yards - Plot for Sale. Akshita Inspiring Edge, Plot No. 44, HMDA Fully Developed Layout. Ph: 9703544199. NT-311536

★గజం కేవలం 2,500/- మాత్రమే. రామోజీ ఫిలింసిటీ, ఇండస్ట్రియల్ పార్క్ దగ్గరలో అన్ని డెవలప్‌మెంట్స్‌తో ప్లాట్లు అమ్మకానికి కలవు. Ph: 8919577389. NT-313887

★చెంగిచర్ల గ్రామ పంచాయతీ ఎదురు గల్లీ, విద్యాజ్యోతి హైస్కూల్ ప్రక్కన 164 చ॥గ॥ ప్లాట్ నెంబర్ 13 అమ్మబడును. సంప్ర: 9494463221. NT-319351

★Gandipet: 900 Sq.yds. Commercial Plot for Sale. West Facing, 30 Ft. Rd., 130 Ft. Road Facing, Clear Property. 9885271600 / 9182559677. NT-311554

★LB Nagar, Chitra Layout, HUDA, Gated Community, 620 Sq.yds. Plot, 80 Ft. Road, Clear Property. 9885271600 / 9182559677. NT-311553

★4 లక్షలకే 605 చ॥గ॥ (5 గుంటలు) ఫాంల్యాండ్ ప్లాట్స్ @ Karamungi, నారాయణఖేడ్. ఆఫర్ కొద్దిరోజులు మాత్రమే. 9100170175. NT-319444

★కాప్రా, శివసాయి ఎన్‌క్లేవ్ గేటెడ్ కమ్యూనిటీలో, నార్త్-ఈస్ట్ ప్లాట్ 661 చ॥గ॥ (సైజ్: 70x85 అడుగుల) అమ్మకం. తూర్పు & ఉత్తరం 30 అ॥ రోడ్లు. 9849470818. NT-319444

★Alwal Telecom Colony: North Facing Open Plot 250 Sq.yds., North Face @ 60K per yd. Ph: 9063001256, 8121324732. NT-319847

**HMDA PLOTS**

★విజయవాడ హైవేని ఆనుకొని Choutuppal దగ్గరలో 50 Acres HMDA & RERA అప్రూవ్డ్ విల్లా ఓపెన్ ప్లాట్లు కలవు. స్పాట్ రిజి. ఆ॥డె॥ Bank Loan. Ph: 9989032598. NT-319702

**లాంచింగ్ ఆఫర్**

★బెంగుళూరు హైవే DTCP అప్రూవ్డ్ కేవలం: రూ. 9,999/-, వరంగల్ హైవే: రూ. 5,500/- & ఫాంప్లాట్లు: రూ. 2,500/-. మీ పిల్లల బంగారు భవిష్యత్తుకై సంప్ర: 9666703666. NT-320384

**ప్లాట్లు కొనబడును**

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522. NT-313886-All

**LAND FOR SALE**

★హైదరాబాద్ నుండి నర్సాపూర్ హైవేలో కౌడిపల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ ఫార్మ్ ల్యాండ్‌లో గజం కేవలం 3 వేలకే. స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడును. మార్కెటింగ్ టీం కావలెను. Ph: +91 9030591797. NT-311558

★నారాయణఖేడ్ దగ్గరలో 1 గుంట భూమి 1.2 లక్షలకు, 5 గుంటలకు 5 లక్షలు మాత్రమే, 1 ఎకరానికి 19.9 లక్షలు భూమి అమ్మకానికి కలదు + మార్కెటింగ్ టీం కావలెను. Ph: 6304614531. NT-319385

**FLAT FOR SALE**

★Luxury Flats for Sale 2BHK, 1080 Sft., Ready to Occupy, No GST, 100% Loan. Saraswati Nagar, Saidabad. 9440498972, 9550533856. NT-09010

**HOUSE FOR SALE**

★కేవలం 39.50 లక్షలకే INDP. కలెక్టరేట్ రోడ్, మంగళ్‌పల్లి, ORR సాగర్ రోడ్. 7893397527. NT-311537

★HMDA Layout INDP Houses 167 Sq.yds. 72L, 1290 Sft. Ready to occupy, WGL H/W, Annojiguda, ORR Service Rd. to 500 Mters. at Ghanapur. 9348101666 / 9966066662. NT-313881

★GR Reddy Nagar, ECIL, G+2+Pent House, Main Road, 2nd Bit upto 50K Rents. Price: 2.80 Cr. Contact: 9502636849. NT-09206

★AADI HOMES: Independent Houses for Sale at Bonguluru Adibatla, 150 Sq.